క్లుప్తంగా

నీలమణిదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



క్యూలో ఉన్న భక్తులు

పాతపట్నం: ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం, పాతపట్నం గ్రామదేవత నీలమణిదుర్గ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారు జామునుంచే స్థానికులతోపాటు ఒడిశా ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి కుంకుమ, ప్రత్యేక పూజలు చేపట్టారు. ఘటాలతో మొక్కులు చెల్లించారు. పలువురు వాహన పూజలు చేశారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం



దాతలను సత్కరిస్తున్న ఆశ్రమం ప్రతినిధులు

సరుబుజ్జిలి: దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతనకు కొంతసమయం కేటాయించాలని రొట్టవలస శ్రీరామానందాశ్రమం వ్యవస్థపకుడు తొత్తడి వెంకటరమణస్వామి తెలిపారు. ఆశ్రమంలో ఆదివారం సత్సంగం నిర్వహించారు. అనంతరం ఆశ్రమ నిర్వహణకు సహకరించిన దాతలు జక్కం వెంకటరావు, రామకృష్ణ, సుశీల, నల్లవీర్రాజుకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యసాయి పల్లకీ సేవ



సత్యసాయి చిత్రపటానికి పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

సారవకోట: మండలంలోని జమచక్రం గ్రామంలో పాతపట్నం జోన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి గ్రామ సేవా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. స్వామి వారి చిత్రపటానికి పల్లకిలో తిరువీధి చేపట్టారు. నగర సంకీర్తన, సత్సంగం కార్యక్రమాలు నిర్వహించారు. నవంబర్‌లో సత్యసాయి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

నరసన్నపేట: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సారవకోట మండలం అల్లుడు చెందిన విద్యార్థిని కనిపించడం లేదని తండ్రి ఫిర్యాదు చేశారు. కాలేజీ బస్సుకు రోజూ వెళ్లేదని శనివారం కూడా అదే విధంగా కాలేజీకి వెళ్లి ఇంటికి రాలేదని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కళాశాలకు వెళ్లి అధ్యాపకుల వద్ద విచారణ చేయగా మధ్యాహ్నం వరకు కాలేజీలోనే ఉందని, తరువాత కనిపించలేదని చెప్పారని పోలీసులు తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ దాలినాయుడు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా



పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థినులు

పొందూరు: శ్రీకాకుళం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల మైదానంలో కొన్న చిన్నారావు మెమోరియల్, రాష్ట్ర స్థాయి సౌత్‌జోన్ సెలెక్షన్స్‌లో మండలంలోని లోలుగు కేజీబీవీ విద్యార్థినులు కె.జానకి, ఎం.ద్రాక్ష, వై.రమ ప్రతిభను కనబరిచారు. రాష్ట్ర స్థాయి షాట్‌పుట్ పోటీలకు కె.జానకి, ఎం.ద్రాక్ష, జావిలన్ త్రోలో వై.రమ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్య, పీఈటీ ఎం.రూపవతి ఆదివారం తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో అండర్-16 విభాగంలో కె.జానకి షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం, జావలిన్ త్రోలో మూడో స్థానంలో నిలిచింది. అండర్-18 విభాగంలో ఎం.ద్రాక్ష షాట్ పుట్‌లో ప్రథమ స్థానం, వై.రమ జావలిన్ త్రోలో రెండో స్థానం, పి.భవాని లాంగ్ జంప్‌లో మూడో స్థానం, హైజంప్‌లో రెండో స్థానం, పి.భవాని లాంగ్ జంప్‌లో మూడో స్థానం, హైజంప్‌లో మూడో స్థానం, కె.ఇందు లాంగ్ జంప్‌లో రెండో స్థానంలో నిలిచారు.

చెట్లు నరికి వేయడం సరికాదు

పాతపట్నం: స్థానిక జోగికొండ రిజర్వ్ ఫారెస్టులో నరికి వేసిన చెట్లను వైఎస్సార్‌సీపీ సినియర్ నాయకుడు బి.నారాయణమూర్తి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువులు, గెడ్డలు, రహదారులు సైతం ఆక్రమణలు గురవుతున్నాయన్నారు. సర్వే నెంబర్లు మార్చి ప్రభుత్వ భూములను కొంతమంది రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారన్నారు. జోగికొండ రిజర్వ్ ఫారెస్ట్‌ను కూడా ఆక్రమించుకుని విక్రయించుకుంటున్నారని ఆరోపించారు.

● నిరుపయోగం



సరుబుజ్జిలి మండలం విజయరాంపురం పంచాయతీ పరిధిలోని కూనజమ్మన్నపేట గ్రామంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన శ్మశాన భవనం నిరుపయోగంగా ఉంది. దహన సంస్కారాలు చేయడానికి గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. చెరువు గట్టుపై దహన సంస్కారాలు చేస్తున్నారు. వర్షాలు, వరదలు వచ్చే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి భవనాన్ని బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

- సరుబుజ్జిలి

● సాగునీటికి అవస్థలు



ఈ చిత్రంలో కనిపిస్తున్నది సరుబుజ్జిలి మండలం బుడ్డివలస సమీపంలో పాడైన షట్టర్. యరగాం- పురుషోత్తపురం ఓపెన్ హెడ్ చానల్‌పై ఉన్న షట్టర్లు పలు చోట్ల శిథిలావస్థకు చేరుకున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సాగునీటిని నిల్వ చేయడానికి, ఇతర ప్రాంతాలకు మళ్లించడానికి రైతులు అవస్థలు పడుతున్నామరు. సాగునీరు వృథాగా కిందికి పోవడం వల్ల సాగునీటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారులు స్పందించి షటర్లు బాగుచేయాలని రైతులు కోరుతున్నారు.

- సరుబుజ్జిలి

● తెరుచుకోని విలేజ్ హెల్త్ క్లినిక్



ఈ చిత్రంలో కనిపిస్తున్నది సారవకోట మండలంలోని చిన్నకిట్టాలపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.25 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్. దీనిని ప్రారంభోత్సవం చేపట్టిన స్థానిక వైద్య సిబ్బంది దీంట్లో సేవలందించిన దాఖలాలు లేవు. ప్రతీ సచివాలయం పరిధిలో గ్రామ స్థాయిలో మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో ఎంఎల్‌హెచ్‌పీలను గత ప్రభుత్వం నియమించింది. వీరు సచివాలయాలకే పరిమితం అవుతున్నారు తప్ప.. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు జ్వరాల బారిన పడుతున్నా ఎక్కడా కనిపించడం లేదు. ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎం ఉండి సేవలందించాల్సి ఉన్నా వీరు కనీసం విలేజ్ క్లినిక్‌ల తలుపులు పోవడంతో చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. స్థానికులు కొంతమంది ద్విచక్ర వాహనాలను భద్రపర్చుకుంటున్నారు.

- సారవకోట

అధ్వాన రహదారులు



బురదమయంగా ఉన్న పారసిల్లి రహదారి



దారుణంగా ఉన్న ముషిడిగట్టు నుంచి ఉప్పరిపేట రోడ్డు



గోతులమయంగా ఉన్న బాలసీమ రహదారి



గోతులతో నిండిన కంబకాయ రోడ్డు

ఇటీవల కురిసిన వర్షాలకు నరసన్నపేట మండలంలోని ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. గోతులు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పారసిల్లి నుంచి రెల్లివలస రోడ్డు దారుణంగా ఉంది. వర్షం పడితే బురదతో నిండిపోతుంది. నడవడానికి కూడా స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఉన్న ఈ రోడ్డును బీటీ రోడ్డు చేయాలని రెల్లివలస వాసులు చేస్తున్న విజ్ఞప్తులు ఫలించడం లేదు. బాలసీమ నుంచి బసివలస, రెడ్డికిపేట మీదుగా నరసన్నపేటకు వచ్చే రోడ్డు గోతులమయంగా ఉంది. 20 గ్రామాల ప్రజలకు ఈ రహదారే ప్రధానం. ముషిడిగట్టు నుంచి ఉప్పరిపేటకు వెళ్లే రహదారి కూడా రూపం కోల్పోతుంది. కనీస మరమ్మతులు కూడా లేకపోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా ఉప్పరిపేట వద్ద ఇసుక ర్యాంప్‌కు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో రోడ్డు మరింత దారుణంగా తయారు అవుతుందని, ర్యాంప్ ప్రారంభం కాక ముందే రోడ్డును శాశ్వత స్థాయిలో అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. నరసన్నపేట నుంచి కంబకాయకు వెళ్లే రోడ్డు గోతులతో నిండి ఉంది. మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

- నరసన్నపేట

●108 రకాల స్వీట్లతో నైవేద్యం



నరసన్నపేట స్థానిక సత్యనారాయణ నగర్‌లో గణపతి నవరాత్రుల చివరి రోజైన ఆదివారం 108 రకాల స్వీట్స్‌తో నైవేద్యం సమర్పించారు. సత్యనారాయణనగర్‌కు చెందిన మహిళలు వీటిని సమకూర్చారు.

- నరసన్నపేట

వినాయకునికి ప్రత్యేక పూజలు



కొత్తవీధి వినాయకునికి పూజలు చేస్తున్న ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: స్థానిక కొత్తవీధిలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణదాస్‌ను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విశ్రాంత ఆర్డీఓ పి.ఎర్రయ్య సత్కరించారు.నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతు రామారావు, కేసీహెచ్‌బీ గుప్త, తంగుడు జోగారావు, పాగోటి రాజారావు, నేతింటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బై..బై.. గణేశా..



వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి వితరలిస్తున్న కమిటీ సభ్యులు

నరసన్నపేట: స్థానిక శ్రీనివాసనగర్‌లో వినాయక విగ్రహ నిమజ్జనం ఆదివారం సందడిగా నిర్వహించారు. 9 రోజులు వివిధ పూజా కార్యక్రమాలు చేపట్టారు. కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

క్రమశిక్షణతో మెలగాలి



మాట్లాడుతున్న గోపీకృష్ణ

నరసన్నపేట: విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణగా ఉంటే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చని డీఆర్‌డీఓ సీనియర్ శాస్త్రవేత్త, బెంగుళూర్ లయన్స్ క్లబ్ సభ్యుడు గోపీకృష్ణ అన్నారు. స్థానిక దేశవానిపేటలోని బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాశం, విద్యార్థి దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చదువులో మెలకులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమణ సాహు ఆధ్వర్యంలో నిర్వహించారు. గోపీకృష్ణ మాట్లాడుతూ చదువుతోపాటు వ్యక్తిత్వ వికాసం, స్కిల్స్‌ను వృద్ధి చేసుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రధానంగా అమ్మాయిలు మరింత జాగ్రత్తగా ఉండాలని, సైబర్ మోసాలకు గురి కావద్దన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు అనేక సంస్థలు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. స్కిల్స్ ఉన్న వారికి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ రంగనాథ్, కార్యదర్శి సాయిరాం, సభ్యులు హేమా చలం, సాయి శ్రీనివాసశర్మ, ఊణ్ణా వెంకటేశ్వరరావు, పొట్నూరు రమేష్, తిరుమల శ్రీను, వసతి గృహ మేట్రిన్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

● కుంకుమార్చనలు



సారవకోట: కుంకుమార్చనల్లో పాల్గొన్న మహిళలు



సారవకోట: కుంకుమార్చనల్లో పాల్గొన్న మహిళలు



ఎల్.ఎన్.పేట: సామూహిక పూజల్లో పాల్గొన్న మహిళలు

పొందూరు: మండలంలోని వినాయక మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జోగన్నపేట, గూనానపేట గ్రామాల్లో కుంకుమ పూజలు నిర్వహించారు. పొందూరు, మలకాం తదితర గ్రామాల్లో అన్న సమారాధనలు జరిపారు.

ఎల్.ఎన్.పేట: మండలంలోని చిన్నకొల్లివలస వంశధార పునరావాస కాలనీలోని వినాయక మండపం వద్ద ఆదివారం వినాయక వ్రతకల్పంతోపాటు రామదేవుని పూజలను సామూహికంగా నిర్వహించారు. పునారావాస కాలనీకి చెందిన సిద్ధి వినాయక కమిటీ సభ్యులతోపాటు గ్రామ యువకుల ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సారవకోట: మండల కేంద్రంలోని కర్ణం-బ్రాహ్మణ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర ఆదివారం భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చనలు చేయించారు. కుమ్మరిగుంట, కిన్నెరవాడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల దగ్గర అన్న సంతర్పణ కార్యక్రమాలు చేపట్టారు.

● అన్నదానం



సరుబుజ్జిలి: అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

సరుబుజ్జిలి: మండలంలోని పురుషోత్తపురం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా యూత్ స్టార్స్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, హోమాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్ని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బూర్జ: మండలంలోని మదనాపురం గ్రామ కాశీవిశ్వేశ్వర దేవాలయంలో వరసిద్ధ వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఆదివారం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. గణేష్ ఉత్సవ కమిటీ, జగన్నాథపురం భక్తి కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ

ఆమదాలవలస: సామాజిక కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి వెంకటేష్ అన్నారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామానికి చెందిన కిల్లి శేషుమోహన్‌నాయుడు పుట్టినరోజు సందర్భంగా కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 45 మంది పేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఆ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు సీతారాం



ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిర్ల ప్రసాద్, తదితరులు

ఎల్.ఎన్.పేట: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు మేధావి కామ్రేడ్ ఏచూరి సీతారాం కమ్యూనిస్టు యోధుడని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సిర్ల ప్రసాద్ అన్నారు. ఏచూరి మృతికి సంతాపంగా ఆదివారం ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలో సీతారాం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఏచూరి మృతి కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయ స్థాయి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారి సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. కార్మికులకు అండగా నిలిచే వ్యక్తి మృతి చెందటం బాధాకరమన్నారు. సురవరపు సింహాచలం, గడప గోవిందరావు, కె.సంతోష్, జీవరత్నం, మడపాన గోవిందరావు, శంకరరావు, ఎ.రామకృష్ణ, వి.రాజు తదితరులు ఉన్నారు.

బెంబేలెత్తిస్తున్న కుక్కలు



సారవకోట బజారువీధిలో గుంపుగా ఉన్న కుక్కలు

సారవకోట: మండల కేంద్రం సారవకోటలో వీధి కుక్కలు చెలరేగిపోతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పదుల సంఖ్యలో కుక్కలు వీధుల్లో తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పాఠశాలలు, ట్యూషన్ సెంటర్లకు వెళ్లే పిల్లల వెంట పడుతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడే కాకుండా అలుదు గ్రామంలో జాతీయ రహదారిపై కుక్కల సంచారం ఎక్కువగా ఉండటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

ప్రహరీ నిర్మించండి



ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ లేని దృశ్యం

మెళియాపుట్టి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. పలుమార్లు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టిలోకి తీసుకువెళ్లామని, ఇటీవల పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావుకు వినతిపత్రాన్ని అందించామని ఉపాధ్యాయులు తెలిపారు. మెళియాపుట్టి గ్రామానికి చెందిన దుక్క చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ కళాశాలకు స్థలాన్ని దానం చేస్తే.. మెళియాపుట్టి మండల కేంద్రంలో విద్యార్థులకు ఇంటర్మీడియెట్ చదువుకోవడానికి అవకాశం లభించిందని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. ప్రహరీ నిర్మిస్తే కళాశాల విద్యార్థులకు చదువుకోవడానికి ప్రశాంత వాతావరణం లభిస్తుందన్నారు.

వినాయక లడ్డూ వేలం రూ.50 వేలు



ఆమదాలవలస: లడ్డూతో సువ్వారి నీలేష్, సునీత



సారవకోట: వేలం పాటలో లడ్డూను దక్కించుకున్న శ్రీనివాసరావు

సారవకోట: మండలంలోని అవలింగి విజయగణపతి ఆలయంలో ఆదివారం నిర్వహించిన వినాయక లడ్డూ వేలంలో ఆ గ్రామానికి చెందిన వారణాశి శ్రీనివాసరావు రూ 50,116 దక్కించుకున్నారు. ఈ ఆలయంలో వినాయక చవితి నుంచి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. లడ్డూను శ్రీనివాసరావు దంపతులకు అర్చకులు జానీ ప్రసాద్ శర్మ అందజేశారు.

గణపతి లడ్డూ వేలం రూ.11 వేలు

ఆమదాలవలస: పట్టణంలోని మోనింగివారి వీధిలో డీ సెవెన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవిత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జనోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గణపతి లడ్డూను వేలం వేశారు. భవిత స్కూల్ యజమాని సువ్వారి సునీత, మురళీధరరావు దంపతులు, నీలేష్ రూ.11వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక పెద్దలు, యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.